పేదల ఆర్థికంగా బలోపేతమే ప్రభుత్వం లక్ష్యం

విశాలాంధ్ర - బిక్కవోలు : పేదలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పందలపాక సొసైటీ అధ్యక్షుడు సత్తి హరి ప్రసాద్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పందలపాక గ్రామంలో జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వలంటీర్లు, గృహ సారథులు కలిసి ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ మరోపక్క ప్రభుత్వం నుంచి ఇంకా ఏమైనా సంక్షేమ పథకాల కావాలా అడిగి తెలుసుకున్నారు. అలాగే వారి అనుమతితో వారి ఇంటికి, సెల్ ఫోన్‌లకు జగనన్న మా నమ్మకం స్టిక్కర్లను అంటించారు. ఈ సందర్భంగా హరి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలు కూడా ఆదర్శంగా తీసుకుంటున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గండి వాసు, కొంకుదురు పిహెచ్ కమిటీ సభ్యులు యాసలపు శ్రీనివాస్, వైఎస్సార్ సిపి నాయకులు రెడ్డి సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలం వ్యాప్తంగా జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమంలో నిర్వహించారు.

ఒకే ఛాన్స్ అంటూ నమ్మించి మోసం : టీడీపీ

విశాలాంధ్ర - నిడదవోలు : ఒకేఛాన్స్ అంటూ ప్రజలను నమ్మించిన జగన్ నిత్యావసర ధరలు పెంచి ప్రజల నమ్మకాన్ని కోల్పోయారని నిడదవోలు పట్టణ టీడీపి అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు అన్నారు. నిడదవోలు నియోజకవర్గ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో నిడదవోలు పట్టణ 27వ వార్డులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధి కల్పించక యువత నమ్మకాన్ని, అభివృద్ధి చేయక ప్రజల నమ్మకాన్ని జగన్ కోల్పోయరన్నారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ కార్యదర్శి తిరుపతి సత్యనారాయణ,కౌన్సిలర్ కారంకి నాగేశ్వరరావు తెలుగు యువత అధ్యక్షులు కారంకి సాయిబాబా, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు నల్లూరి పుష్పావతి,క్లస్టర్ ఇంచార్జ్ ఆకుతోటసతీష్ కుమార్,షేక్ కరీం,వరసాల రామకృష్ణ, ఎండిఇస్మాయిల్ ఖాన్, తోటపవన్ ,బైపైరాజేశ్వర రావు,భాస్కరపట్ల రాజారా మ్మోహన్,ప్రసాద్, మానురిశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర నిధులతో సీఎం స్టిక్కర్లు :మాలకొండయ్య

విశాలాంధ్ర - కాకినాడ : భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం వారోత్సవాలు పురస్కరించుకుని ఆదివారం కిర్లంపూడి మండలంలో వీరవరం గ్రామంలో గల మాజీ మంత్రి తోట సుబ్బారావు ఇంటి వద్ద తోట సర్వారాయుడు అధ్వర్యంలో పత్రికా సమావేశంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మీడియా ప్రతినిధి యెనిమిరెడ్డి మాలకొండయ్య మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సంక్షేమ పథకాలు వివరాలు చూస్తే అన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే కానీ రాష్ట్ర ప్రభుత్వం చేసింది ఏముంది అని అన్నారు. సామాన్య ప్రజలకు అందుతున్న రేషన్, రైతులకు ఇస్తున్న భరోసా కానీ పిఎంఎవై ఇళ్లు, సర్వ శిక్షా అభియాన్ అధ్వర్యంలో స్కూల్ అభివృద్ధి, జాతీయ ఆరోగ్య మిషన్ పథకంలో అర్బన్ హెల్త్ సెంటర్, ఇలాంటి ఎన్నో పథకాలు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నవి మాత్రమే కానీ ఈ ప్రభుత్వం ప్రజలు చేసింది ఏమీ లేదని ఆయన దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఎల్ డైరెక్టర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట సర్వారాయుడు మాట్లాడుతూ ఈ వారోత్సవాలలో భాగంగా 12న కాకినాడలో దీన్ దయాళ్ ఫౌండేషన్ తోట సుబ్బారావు రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్‌ల ఆధ్వర్యంలో వినికిడి లోపం ఉన్న వారికి మిషన్‌ల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంకా రాష్ట్ర మీడియా ప్రతినిధి పెద్దిరెడ్డి రవి కిరణ్, పార్టీ జిల్లా కార్యదర్శి గండి కొండలరావు, సింగిలిదేవు సత్తిరాజు, దాట్ల సూర్యనారాయణ రాజు, దిలీప్ కుమార్ సదనాని, కెంగం హరి రామ ప్రసాద్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఈస్టర్

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలం ఈస్టర్ పండగను క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు ఉదయం నుండి మండలంలోని ఆయా క్రైస్తవులు దేవాలయాలు ఉదయం నుండి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఈస్టర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు అలాగే దేవరపల్లిలో లైట్ హౌస్ బాప్టిస్ట్ చర్చిలో ఈస్టర్ పండగను సందర్భంగా పాస్టర్ గాబ్రియేలు ఎస్తేరు ల ప్రత్యేక ప్రార్థన నిర్వహించే ఈస్టర్ పండుగ ప్రాముఖ్యతను వివరించారు

రాజమహేంద్రవరం

విశాలాంధ్ర - చాగల్లు : ప్రేమ, శాంతి, క్షమాపణ గుణాలు ప్రజలందరూ అలవర్చుకోవాలని యేసుక్రీస్తు తన జీవితం, మరణం, పునరుత్థానం ద్వారా రుజువు చేశారని పాస్టర్ ఎస్. పెద్దిరాజు తెలిపారు. రూపాలు వేరైనా అంతిమంగా భగవంతుడు ఒక్కడేనని, ఒకరిపట్ల ఒకరు ప్రేమతో, దయాగుణంతో వ్యవహరించాలని మండలంలోని క్రైస్తవులందరూ ఆదివారం ఈస్టర్ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఆత్మీయులు, కుటుంబ సభ్యులు భౌతికంగా దూరమైనప్పటికీ వారి సమాధుల తోటల వద్దకు వెళ్లి ఘన నివాలర్పించడం ద్వారా ఆత్మీయంగా దేవుని సన్నిధిలో ఉన్నామని విశ్వసిస్తామని తెలిపారు. ఎన్ని ఒత్తిడులున్నా వాటన్నింటినీ తట్టుకుని నిలబడే శక్తి దేవుడు ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు.

పవన్‌కు ఒక అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి

విశాలాంధ్ర - అనపర్తి : పవన్ కళ్యాణ్‌కు ఒక అవకాశం ఇవ్వాలంటూ పేరా రామచంద్రపు రంలో జనసేన పార్టీ నియోజ కవర్గ ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో జనసైనికులు ఆదివారం ఇంటింటికి వెళ్లి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వీర మహిళలు కాశీ రాణి, సూర్య కుమారి, వెంకట లక్ష్మీ,నాగు, రాంకీ రెడ్డి, ప్రసాద్ రెడ్డి,చైతన్య రెడ్డి, రామారావు, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తండ్రి బాధ చూడలేక కూతురి ఆత్మహత్య

విశాలాంధ్ర - సీతానగరం : తండ్రి బాధ పడుతున్నాడు అని కూతురు ఆత్మహత్య చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం మండలంలో రాజంపేట గ్రామానికి చెందిన కవల సత్య నాగు (19), తండ్రీ పేరు కవల వెంకటేశ్వరరావు గత కొంత కాలంగా తండ్రి అనారోగ్యంతో బాధపడుతున్నాడని, తండ్రికి అయ్యే మందులు ఖర్చు తనకి ఖర్చు పెట్టుకోకుండా, తనకూతురు ఫీజు కట్టి చదివించడం వల్ల అది తన కుమార్తె చూసి తట్టుకోలేక అమ్మాయికి దగ్గరలో ఉన్న గడ్డి మందు సేవించి ఆత్మహత్య చేసింది. అది గమనించిన తల్లిదండ్రులు చావు బ్రతుకుల్లో ఉన్న తన కుమార్తెను గవర్నమెంట్ హాస్పిటల్ వైద్యం చేయుస్తుండగా ఆదివారం తెల్లవారుజామున అమ్మాయి మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. దీనిపై ఎస్ఐ శుభ శేఖర్‌కు ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఏమ్ఎల్సి రిపోర్ట్ రాగ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మహాసభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కాకినాడ : ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కాకినాడ కమిటీ అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం రాగంపేటలో పిహెచ్సి హెల్త్ సెంటర్ వద్ద ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కాకినాడ జిల్లా ప్రథమ మహాసభ కరపత్ర ఆవిష్కరణ జరిగింది. ఈ ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కొరకు జిల్లాలు వేరు చేసిన నేపథ్యంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కాకినాడ జిల్లా ప్రథమ మహాసభ కాకినాడలో ఈనెల 15న జరగనున్నాయని, ఈ మహాసభలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పారిశుద్ధ్య కార్మికులు, ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న వాటర్ వర్క్స్, స్ట్రీట్ లైట్స్, పార్క్ మద్దూర్, డాటా ఎంట్రీ ఆపరేటర్స్ తదితర రంగాల కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఆప్కాస్ కార్మికులను తక్షణమే పర్మినెంట్ చేయాలని ప్రసాద్ అన్నారు. మెడికల్ అలవెన్సులు బకాయిలు జీతంతో కలిపి మొత్తం కనీస వేతనాలు 26 వేల రూపాయలు మంజూరు చేయాలని ప్రసాద్ డిమాండ్ చేశారు. సచివాలయాలకు అక్రమంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను బదలాయించడం వల్ల కార్మికులపై అదనపు పని భారం మోపడం, వెట్టి చాకిరి చేయించడం, మున్సిపల్ కార్మికులు అంటే చులకనగా చూస్తున్నారని, కనీసం స్త్రీలకు గౌరవ మర్యాదలు కూడా ఇవ్వడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మొండి వైఖరి మానుకొని మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను సచివాలయాలకు బదలాయించడం మానుకోవాలని ఆయన అన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సిపిఎస్ రద్దు చేస్తామని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని గద్దెనెక్కిన సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు బొబ్బిలి సత్యనారాయణ, బంగారు రాజేష్, బొబ్బిలి ఈశ్వరరావు, మీసాల చక్రవర్తి, భూపతి నాగరాజు, ముత్యాల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మోదీ ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఐ ప్రచార ఆందోళన

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగ ప్రభాకర్
14న అంబేద్కర్ సెంటర్ వద్ద భహిరంగ సభ
సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు

విశాలాంధ్ర - కాకినాడ : కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న మతోన్మాద, రాజ్యాంగ, లౌకిక ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 14 నుండి 30 వరకు కాకినాడ జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన ప్రచార ఆందోళన నిర్వహిస్తున్నట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు దేగ ప్రభాకర్ పిలుపు నిచ్చారు. ఆదివారం ఉదయం స్థానిక కాస్మో హాల్ లో సిపిఐ కాకినాడ జిల్లా కార్యవర్గ సమావేశం జి లోవరత్నం అధ్యక్షతన జరిగింది. ముందుగా దేగ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ సంఘ పరివార్ సూచనలతో మోదీ పరిపాలన చేస్తున్నారని, రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని తూట్లు పొడుస్తున్నారని ఆయన అన్నారు. మతోన్మాదం పేరుతో దేశాన్ని విచ్ఛిన్నం చేసి అఖండ హిందూ భారత్ పిలుపుని అమలు చేయాలనుకుంటున్నారు. భారతదేశం భిన్న జాతులు, భిన్న సంస్కృతులు, భిన్న భాషలగల దేశమని అటువంటి భారతదేశాన్ని నరేంద్ర మోదీ హిందూ మతోన్మాదంగా మార్చాలని కుట్ర చేస్తున్నారన్నారు. దేశంలో ఉన్న ప్రభుత్వం రంగసంస్థలను అమ్మేసి బడా కార్పొరేట్ వ్యక్తులకు దాసోహం చేస్తున్నారు. దేశ సహజ సంపదను అదానీ, అంబానీ చేతుల్లో పెడుతున్నారన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు మాట్లాడుతూ దేశంలో దళిత మైనార్టీ వర్గాలపై దాడులు విపరీతంగా చేస్తున్నారని వారు తెలిపారు. విశాఖ ఉక్కు పోరాటం 700 రోజులు పైపడిన ఇప్పటికీ రాష్ట్రంలో అధికార ప్రతిపక్ష పార్టీలు నోరు ఇప్పడంలేదని వారు విమర్శించారు. ఏడు నియోజకవర్గాల్లో బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహిస్తామని చివరగా ఈనెల 14న బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. దీనికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ దేగలు హాజరవుతారని వారు పిలుపునిచ్చారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కె బోడకొండ, సహాయ కార్యదర్శులు తోకల ప్రసాద్, కార్యవర్గ సభ్యులు పి సత్యనారాయణ, శివకోటి రాజు, పీస్ నారాయణ, టి అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

రూ.9 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - రావులపాలెం : తొమ్మిది కోట్లతో చేపట్టనున్న రావులపాలెం మండలం గోపాలపురం గ్రామం నుంచి ముమ్మిడివరప్పాడు మీదుగా గంటి వెళ్లే రహదారి విస్తరణ, పటిష్ట పరిచే పనులకు ఆదివారం గోపాలపురం సెంటర్లో ప్రభుత్వ విఫ్ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి శంకుస్థాపన చేశారు. సిఆర్ఎఫ్ నిధుల నుంచి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కొత్తపేట నియోజకవర్గానికి రూ.9 కోట్లు మంజూరు చేశారని, గోపాలపురంలో రోడ్డు డబుల్ లైన్ రోడ్డుగా తీర్చిదిద్దుతామని, అలాగే నియోజకవర్గంలోని నార్కేడ్ మిల్లి పాలేనికి వెళ్ళే రోడ్డు, రావులపాలెం సీఆర్సీ రోడ్డు మంజూరు చేయడం జరిగిందన్నారు, అంకంపాలెం రోడ్డు, మడికి రోడ్డు ప్రతిపాదనలు పంపించామని వీలైనంత త్వరగా రోడ్డు మంజూరు చేయించి అవి కూడా నిర్మిస్తామని రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో కొత్తపేట నియోజకవర్గంలో రోడ్లను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. వివిధ కమ్యూనిటీ భవనాలు నిర్మిస్తున్నామని, నియోజకవర్గంలో వివిధ సంక్షేమ పథకాల రూపంలో ప్రజల ఖాతాలలోకి నేరుగా సుమారు రూ.1000 కోట్లు జమ చేయడం జరిగింది అని, సంక్షేమంతో పాటూ అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళుతున్నామని, కష్టపడి పని చేస్తున్నాం కనుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రతీ ఇంటికి వెళ్ళి వారికి అందించిన సంక్షేమం, జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించగలుగుతున్నామన్నారు. పేద ప్రజలకు అండగా నిలిచిన ప్రభుత్వం వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అని ప్రజలు అన్ని గమనిస్తున్నారని వారే అంతిమ నిర్ణేతలని అన్నారు.

షుగర్ ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలి : గారపాటి

విశాలాంధ్ర - చాగల్లు : చాగల్లు జైపూర్ షుగర్ ఫ్యాక్టరీని తక్షణం తెరవాలని ఏపీ రైతు సంఘం జిల్లా కన్వీనర్ గారపాటి వెంకట సుబ్బారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదివారం డిమాండ్ చేశారు. 13 మండలాలు 280 గ్రామాలు చెరుకును పండించే వారిని నియోజకవర్గంలో ఒక ప్రధానమైన పరిశ్రమని ప్రత్యక్షంగా రైతులు పరోక్షంగా అనేక వృత్తుల వారు కుటుంబాలు ఈ ఫ్యాక్టరీపై ఆధారపడి జీవించేవారు అన్నారు. నాడు ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో కొవ్వూరు వైసీపీ నియోజకవర్గ కన్వీనర్ తానేటి వనిత ప్రస్తుత హోం శాఖ మంత్రి తాము అధికారంలోకి వస్తే ఫ్యాక్టరీ పున్న ప్రారంభిస్తామని రైతుల్ని ఉద్యోగ స్తుల్ని కార్మికుల్ని ఆదుకుంటామని చెప్పి, మాట తప్పారన్నారు. రాష్ట్రంలో 29 చెరుకు ఫ్యాక్టరీలకు గాను నేడు అయిదు ఫ్యాక్టరీలు మాత్రమే పనిచేస్తున్నాయన్నారు. పొరుగు రాష్ట్రాల్లో చెరుకు ఉత్పత్తి పెరిగిందని మన రాష్ట్రంలో చెరుకు ఉత్పత్తి తగ్గిందన్నారు . ప్రభుత్వాలు కొత్త పరిశ్రమలు స్థాపించకపోయిన ఉన్న పరిశ్రమలను ప్రారంభించాలని రైతులు ప్రజలు ఈనాటికి కోరుకుంటున్నార న్నారు ప్రభుత్వం అనేక ప్రైవేట్ కంపెనీలకు వ్యక్తులకు లక్షల కోట్లు రాయితీలు ఇస్తుందని ఒక నియోజకవర్గంలో కొన్ని వందల కుటుంబాలు జీవనోపాధికి సంబంధించిన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోకపోవడం వల్ల స్థానిక రైతాంగం తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు ఏప్రిల్ 14న కొవ్వూరు నియోజకవర్గం విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చాగల్లు షుగర్ ఫ్యాక్టరీ పై స్పందించి ఫ్యాక్టరీ తెరవాలని డిమాండ్ చేశారు.పత్రికా ప్రకటన విడుదల చేసిన వారిలో చెరుకు రైతు సంఘం నాయకులు కొడవటి వెంకటరాయుడు కొఠారు నాగేశ్వర రావు, కంకటాల బుద్ధుడు, జుజ్జవరపు శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

కార్మికుల హక్కులను హరిస్తున్న యాజమాన్యంపై పోరాటమే లక్ష్యం

ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు తాటిపాక మధు

విశాలాంధ్ర-రాజమండ్రి : పేపర్‌మిల్ చరిత్రలో ఎప్పుడు లేనంతగా ఇప్పుడున్న యాజమాన్యం, ఏవిపి కార్మికుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారని , కార్మికుల హక్కులను హరిస్తున్నారని ఈ యాజమాన్యం తోక ముడవలంటే వచ్చే గుర్తింపు ఎన్నికల్లో అన్ని సంఘాలు ఐక్యంగా ఉండి యాజమాన్యం తొత్తు అవినీతి కార్మిక సంఘమును ఓడించడమే ఏఐటీయూసీ అనుబంధ ఆంధ్ర పేపర్ మిల్ వర్కర్స్ యూనియన్ లక్ష్యం అని ఏఐటీయూసీ ఉపధ్యక్షులు తాటిపాక మధు పిలుపునిచ్చారు. నేడు పేపర్ మిల్ వర్కర్స్ యూనియన్ కార్యవర్గ సమావేశం యూనియన్ అధ్యక్షులు ఏ సత్యనారాయణ అధ్యక్షత వహించారు గౌరవ అధ్యక్షులు జీవి రామారావు, ప్రధాన కార్యదర్శి కృష్ణ పేపర్‌మిల్‌లో జరుగుతున్నా కార్యక్రమాలను, వచ్చే గుర్తింపు ఎన్నికల్లో మన వైఖరిపై నివేదిక ప్రవేశ పెట్టగ కార్యవర్గ చర్చించి ఆమోదించింది ముఖ్య అతిథిగా పాల్గున్నా మధు మాట్లాడుతూ యాజమాన్యం, అవినీతి నాయకుడు ఇద్దరు వల్ల కార్మికులు మానసికంగా ఆవేదన చెంది చివరకు కార్మికుడు చినిపోయారని అయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక శాఖ యాజమాన్యానికి తొత్తుగా మారిందన్నారు . కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిస్కారం కావడం లేదని యాజమాన్యం నిరంకుశంగా వ్యవహరిస్తుందని అన్నారు. తొమ్మిది కార్మిక సంఘాలు ఐక్యంగా ఉండి పోటీచేసి యాజమాన్యనకి బుద్ధి చెప్పాలని మధు కార్మిక లోకానికి పిలుపు నిచ్చారు ఈ సమావేశములో యూనియన్ నాయకులూ రాజా , వెంకటరావు, బద్రరావు, పోలిశెట్టి, రమణ తదితరులు ప్రసంగించారు.

రెండు సబ్ స్టేషన్లు మంజూరు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - అనపర్తి : బిక్కవోలు మండలం పందలపాక, పెదపూడి మండలం సంపరకు విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూరయ్యాయని రూ.6 కోట్ల వ్యయంతో సబ్ స్టేషన్ల నిర్మాణం చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ చెప్పారు. ఆదివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ సబ్ స్టేషన్ల నిర్మాణానికి టెండర్లు ప్రక్రియ కూడా పూర్తయిందని త్వరలో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని తెలిపారు.దీంతో లోవోల్టేజి సమస్య తీరుతుందని గృహ వినియోగదారులకు, రైస్ మిల్లర్స్, పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్ అందించే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు.

మండలమంతా ఒకే పోలీస్ స్టేషన్ పరిధి

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట పోలీస్ స్టేషన్ పరిధిలో ఇప్పటివరకు సామర్లకోట మున్సిపాలిటీ, మండలంలోని హుస్సేన్‌పురం, వేట్లపాలెమ్, జి మెడపాడు, జి కొత్తూరు, పిబిదేవం గ్రామాలున్నాయి. కాకినాడ రూరల్‌లోని తిమ్మాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో అచ్చంపేట, గొంచాల, నవర, పవర, ఉండూరు, పి వేమవరం, కొప్పవరం, వల్లురు, సీతారామపురం గ్రామాలు, కాకినాడ ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో మాధవపట్టనం, వికే రాయపురం, బోయినపూడి, మామిళ్ళదొడ్డి గ్రామాలు కొనసాగుతూ వచ్చాయి. కాగా పరిపాలనా సౌలభ్యంలో భాగంగా జిల్లాలోని ఇంద్రపాలెం, తిమ్మాపురం పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఇప్పటి వరకు ఉన్న 18 గ్రామాలను సామర్లకోట పోలీస్ స్టేషన్ పరిధిలోకి ప్రభుత్వం విలీనం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర డిజిపి కార్యాలయం నుండి వచ్చిన ఈ ఆదేశాలు కాకినాడ పోలీస్ సబ్ డివిజన్ ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న 14 గ్రామాలను పెద్దాపురం పోలీస్ సబ్ డివిజన్లోని సామర్లకోట పోలీస్ స్టేషన్ పరిధిలోనికి తీసుకువచ్చారు. ఈ ఉత్తర్వులను కాకినాడ, పెద్దాపురం డిఎస్పి కార్యాలయాలకు, సంభందిత సిఐ లకు, పోలీస్ స్టేషన్‌లకు అందాయి. ఈ ఉత్తర్వులు తక్షణం అమలులోకి వస్తాయని పోలీస్ అధికారులు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీనితో సామర్లకోట మండల పరిధిలో ఉన్న గ్రామాలన్నీ ఇకపై సామర్లకోట పోలీస్ స్టేషన్ పరిధిలోకి రావడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

భక్తి శ్రద్ధలతో ఈస్టర్ ప్రార్థనలు

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట పట్టణంలోని పిఠాపురం రోడ్డులో ఉన్న క్రైస్తవుల సమాధుల తోట కొవ్వొత్తుల వెలుగులతో వెలిగిపోయింది. క్రైస్తవ ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆచరించే పండుగల్లో ఒకటైన ఏసుక్రీస్తు పునరుద్దాన (ఈస్టర్) పండుగను ఆదివారం క్రైస్తవ ప్రజలు ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. స్థానిక సమాధుల కమిటీ అధ్యక్షులు బిఎస్ వందనం ఆధ్వర్యంలో క్రిస్టియన్ మైనార్టీ కో ఆప్షన్ సభ్యులు సల్లూరి కళ్యాణ్ అధ్యక్షతన జరిగిన ఆరాధన కార్యక్రమంలో ఏసుక్రీస్తు సిలువలో మరణించి మూడవ దినాన్న సమాధి నుంచి సజీవుడిగా లేచిన సందర్భాన్ని జ్ఞాపకం చేసుకుంటూ ఏసుక్రీస్తు రెండవ రాకడలో మృతి చెందిన తమ పితరులు సైతం ఆయన మాదిరిగానే సజీవులుగా తిరిగి లేస్తారనే నమ్మకంతో క్రైస్తవ ప్రజలు ఆదివారం తెల్లవారుజాము రెండు గంటల నుంచి సమాధుల తోటలో చేరి వారి పితరుల సమాధులను కొవ్వొత్తులతో, పూలతోనూ సుందరంగా అలంకరించి ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. రాష్ట్ర కార్మిక సంఘం నాయకులు దవులూరి సుబ్బారావు, మండల పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ పాలమాటి ఆనంద్ బాబు, ఆంధ్ర బాప్టిస్టు సంఘ దైవజనులు రెవ బి కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పెదపూడి : పేదరిక నిర్మూలనే ధ్యేయంగా, జనరంజకమైన పరిపాలన సాగిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి నేతృత్వంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని ప్రజలంతా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. శవాపురం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఆదివారం మూడో రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆప్యాయంగా ప్రజలను పలకరించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా 46 నెలలుగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలోని 99 శాతం హామీలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుం దన్నారు. సంక్షేమ పథకాల అమల్లో ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావులేకుండా నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకే పథకాల లబ్ది సొమ్మును జమ చేస్తూ పారదర్శక పాలన అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు జగన్తోనే ఆర్థిక భరోసా లభిస్తోం దన్నారు. ఎంపీపీ కేతా తులసి. జెడ్పీటీసీ సభ్యురాలు పేపకాలయ వెంకటలక్ష్మి ఎంపీటీసీ సభ్యురాలు చందాళ్ల పార్వతీ, సొసైటీ చైర్మన్ గాజంగి వెంకటరమణ, నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

నేటి నుంచి మా నమ్మకం నువ్వే జగన్

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం మండలం కామనగరువులో సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారదులతో కలిసి రేపటినుండి జరిగే మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి ఆదివారం సన్నాహక సమావేశం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి విశ్వరూప్ తనయుడు పినిపే శ్రీకాంత్, ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మి, కామనగరువు సర్పంచ్ నక్కా అరుణకుమారి చంద్రశేఖర్, కుడుపూడి బాబు, అమలాపురం మండల అధ్యక్షులు బొంతు గోవింద్ శెట్టి, జడ్పీటీసీ పందిరి శ్రీహరి రాంగోపాల్, ఎంపీటీసీ మెండు దుర్గా భవానీ, ఉపసర్పంచ్ రాజులపూడి భాస్కరరావు, గ్రామ కమిటీ అధ్యక్షులు రాజులపూడి మురళి, పార్టీ కన్వీనర్లు, గృహసారదులు, వాలేంటరీలు, మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిల్లా జగదీశ్వరి పుట్టినరోజు వేడుక

విశాలాంధ్ర - అమలాపురం : తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకురాలు, టీడీపీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు, రాజానగరం నియోజకవర్గ పరిశీలకురాలు, మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి జన్మదిన వేడుకలు వారి స్వగృహం వద్ద ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహణ కార్యదర్శి మెట్ల రమణబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల వినాయకరావు (గణేష్), 5వ వార్డ్ కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ పెచ్చెట్టి విజయలక్ష్మి,వాసంశెట్టి అమ్మాజి, జిల్లా తెలుగుదేశం కార్యదర్శి అల్లాడి సోంబాబు, జిల్లా తెలుగురైతు నాయకులు మట్ట మహాలక్ష్మి ప్రభాకర్, వేగురాజు వెంకట్ రాజు, ఉప్పలగుప్తం మాజీ జెడ్పిటిసి సభ్యులు దేశ లక్ష్మీనారాయణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నల్ల స్వామి. లింగోలు పెదకాపు సమక్షములో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకను జరుపుకున్నారు. తెలుగుదేశం సీనియల్ నాయకులు హితులు మాజీ కౌన్సిలర్ ఆశెట్టి ఆదిబాబు, జంగా అబ్బాయి వెంకన్న, మాజీ సర్పంచ్ పోతుల నాగరాజుతదితరులు వారికీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర - గొల్లప్రోలు : గొల్లప్రోలు పట్టణంలోని స్థానిక షేక్ పేరాజీ లుంబాజీ ఉన్నత పాఠశాల నందు (1976-1977)పదో తరగతి చదువుతున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సత్కరించారు. అనంతరం ఒకరినొకరు పరిచయం చేసుకుని, ఆనాటి మరుపురాని మధుర సంఘటనలు గుర్తుకు తెచ్చుకుని ఆద్యంతం ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. నాలుగున్నర దశాబ్దాల అనంతరం కలుసుకున్న వీరి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈ సందర్భంగా వారు తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.

ఆర్యవైశ్యుల ఆత్మీయ కలయికకు తరలి రండి

విశాలాంధ్ర - కొత్తపేట : మే నెల ఏడో తేదీన రాజమండ్రిలో జరిగే ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల ఆర్యవైశ్యుల ఆత్మీయ కలయికకు తరలిరావాలని జిల్లా ఆర్యవైశ్య పెద్దలు పిలుపు నిచ్చారు. ఆదివారం కొత్తపేట ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఏడో తేదీ జరిగే ఈ సమావేశానికి గ్రామాల వారీగా అధిక సంఖ్యలో ఆర్యవైశ్య సోదర సోదరీమణులు తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కొల్లూరి చినబాబు, కొరుప్రోలు వెంకటేశ్వరరావు, కంచర్ల చిన్న వీరభద్రరావు, పల్లపోతు బంగారం, కంచర్ల ప్రసాదు, మానేపల్లి శ్రీనివాస్, సత్యవరపు జమీందార్, శ్రీఘాకోళ్ళపు బాబి, డాక్టర్ పి కృష్ణారావు, శ్రీఘాకోళ్ళపు శ్రీను పాల్గొన్నారు.

హలీం కొవ్వూరు ప్రజలకు హైదరాబాద్

విశాలాంధ్ర - కొవ్వూరు : ముస్లిం సోదరులకు రంజాన్ మాసంలో ఉపవాసం ఉండిన తర్వాత తినటం ఆనవాయితీగా వస్తోంది. అయితే మిగతా ప్రాంతంలో హలీం తినాలన్న కోరిక మనసులో ఉండిపోతుంది. ఈ సమయంలో కొవ్వూరు చెందిన యూనిస్ షరీఫ్ వైజాగ్‌లో సాఫ్ట్వేర్ ఇంజనీర్గా పనిచేస్తున్నారు. ఆయనకు ఒక ఆలోచన వచ్చింది తాను పుట్టిన జన్మభూమి కొవ్వూరులోని ముస్లింలకు ఇతర ప్రజలకు హలీం అందజేయలని ఆలోచన వచ్చింది. దానిలో భాగంగా సాఫ్ట్వేర్ ఉద్యోగానికి నెల రోజు సెలవు పెట్టి సొంత ఊరు వచ్చి హైదరాబాదులో తాను నేర్చుకున్న చికెన్ హలీం మటన్ వంట చేసే అందజేస్తున్నారు. వ్యాపార ఆలోచన లేకుండా సేవ మార్గంలో కొవ్వూరు ప్రజలకు హలీమ్‌ని రుచి చూపించాలనే మంచి ఉద్దేశంతో ప్రజలను అందిస్తున్నారు. దీంతో హలీమ్ అంటే వినే ముస్లిమేతర సోదరులతో పాటు హిందూ ప్రజలు కూడా హలేని కొనుగోలు చేసి తింటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

చలివేంద్ర ప్రారంభం

విశాలాంధ్ర - ఏలేశ్వరం : మండలంలోని ఎర్రవరం గ్రామంలో వివేకానంద సేవా సమితి ట్రస్టు ఆధ్వర్యంలో వేసవికాలం దృష్టిలో ఉంచుకుని చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావు మాట్లాడుతూ పాదచారుల దాహాతిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలం లోని వివిధ గ్రామాల్లో మరిన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కడలి సత్యనారాయణ, సారా శ్రీను, అడపా శివప్రసాద్, ఎర్రవరం ఆటో యూనియన్ సభ్యులు ఉన్నారు.

ఇంటిస్థలం దస్తావేజులు పోయినవి

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం మండలం గోపాలపురం గ్రామానికి చెందిన **షేక్ అమ్మాజీ భర్త బహదూర్**కు గోపాలపురం రెవిన్యూ పరిదిలో డాక్యుమెంట్ **నెంబర్ 629/1991లో 4 సెంట్లు,** భూమి కలదు గోపాలపురం గ్రామంలోని బహదూర్ ఇంటి వద్ద నుండి **24/03/2023**తేదీన డాక్యుమెంట్లు తీసుకొని జిరాక్స్ తీయించడానికి వెళ్ళుచుండగా మార్గ మధ్యలో పడిపోయినవి. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్ కు తెలుపగలరు. **షేక్ అమ్మాజీ (భర్త) బహదూర్** గోపాలపురం గ్రామం, గోపాలపురం మండలం,తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్ర ప్రదేశ్. సెల్ : **9505032354**